శ్రీవారినిద ర్శించుకున్న ఎమ్మెల్యేబ ండ్లద ంపతులు

తిరుమలలోఎమ్మెల్యేబ ండ్లద ంపతులు

గద్వాల, జనవరి 1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుమల దేవస్థానంలో వేంకటేశ్వర స్వామిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఆయన సతీమణి జ్యోతి, కుమారుడు సాయిసాకేత్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలుచేశారు. అనంతరంతీ ర్థప్రసాదాలుస్వీ కరించారు.

ఎమ్మెల్యే విజయుడిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

అయిజ, జనవరి 1: అలంపూర్ ఎమ్మెల్యే విజయుడిని అయిజ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం కర్నూల్‌లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయుడు చెప్పారని బీఆర్ఎస్ నాయకులు అంజి తెలిపారు. వచ్చే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

చిన్నప్పటి నుంచే గొప్పకలలు కనాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- చిల్డ్రన్ హోమ్‌లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

వనపర్తి, జనవరి 1 : విద్యార్థులు గొప్ప కలలు కని వాటిని సాకారం చేసుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని చిల్డ్రెన్స్ హోమ్, గిరిజన సంక్షేమ పాఠశాలలో సోమవారం నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే గొప్ప కలలు కనాలని, వాటి సాకారం కోసం భగీరథ ప్రయ త్నం చేయాలన్నారు. అప్పుడే వారి కృషికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని, అది చదువులోనైనా, ఆటలోనైనా కావచ్చన్నారు. ఇందు కోసం ఏదైనా సరే ఇష్టపడి చేస్తేనే కష్టమైనా సులువుగా అనిపిస్తుందన్నారు. విద్యార్థులు కొత్త సంవత్సరం కొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్, గిరిజన పాఠశాలలవి ద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేస్తున్నకలె క్టర్

బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి

మదనాపురం, జనవరి 1 : బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై మురళి కథనం ప్రకారం మండలంలోని కొన్నూరు గ్రామానికి చెందిన ముచ్చర్ల గట్టన్న యాదవ్ (43) గొర్రెల కాపరి. ఆదివారం రాత్రి బయటికి వెళ్లి వస్తానని తన భార్యతో చెప్పి వెళ్లాడు. కొన్నూరు నుంచి అమ్మపూర్ వెళ్లే దారిలో చాకలి శాంతన్న పొలం వద్ద బైక్‌పై నుంచి కిందపడగా తలకు గాయమైంది. కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించిన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని మృతుడి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గతంలో గొద్దెల కురుమన్న అనే వ్యక్తి అదే ప్రాంతంలో బైక్ ప్రమాదంలో మృతి చెందాడని, కుర్మన్నకు గట్టన్నకు గొడవలు జరిగాయని తనభర్త మృతిపై అనుమానం ఉందని బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచే డతున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుడి ఆచూకీ లభ్యం

కొత్తకోట, జనవరి 1 : మండలంలోని పాలెం గ్రామ సమీపంలోని స్నేహ దాబా వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం పోలీసులు గుర్తించగా మృతుడి ఆచూకీ లభ్యమైనట్లు ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం కొయిల్‌కొండ మండలం దామాయిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి కృష్ణయ్య(55) కొంతకాలంగా హైదరాబాద్‌లో వెల్డర్‌గా పని చేస్తున్నాడు. కృష్ణయ్యతో పాటు మరో వ్యక్తి సూరితో కలిసి పాలెం గ్రామ సమీపంలో కోళ్ల ఫారంలో వెల్డింగ్ పని చేయడానికి ఇక్కడికి వచ్చారు. గురువారం కృష్ణయ్య , సూరి కలిసి హైదరాబాద్‌కు వెళ్లేందుకు స్నేహ దాబా దగ్గరకు వచ్చారు. మృతుడి భార్య యాదమ్మకు తాను వస్తున్నానని సూరి ఫోన్‌లో చెప్పారు. మూడు రోజులైనా కృష్ణ య్య ఇంటికి చేరుకోలేదు. ఆలోపే సోషల్‌మీడియా, వివిధ పత్రికల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని, మృతదేహం వద్ద బ్యాగు ఉండటం గుర్తించి సోమవారం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వనపర్తి ఏరియా దవాఖానకు మృతుడి భార్యతో పాటు బంధువులు చేరుకొని గుర్తించడంతో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు.

మూడు రైస్‌మిల్లులపై కేసు నమోదు

పాన్‌గల్, జనవరి 1 : వరిధాన్యం బస్తాలు పక్కదారి పట్టించిన ఘటనలో మండలంలోని మాందాపూర్‌లో మూడు రైస్ మిల్లులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించింది. కేటాయించిన ధాన్యం, ప్రభుత్వానికి అప్పగించిన సీఎమ్మార్ బియ్యంపై తనిఖీలు చేయగా మండలకేంద్రంలోనిపర మేశ్వరరైస్ మిల్లులో 10,469 బస్తాలధాన్యం, మండలంలోని మాందాపూర్ గ్రామంలో మీనాక్షి ఫుడ్ ప్రొడక్ట్ మిల్లులో 2,25,179 బస్తాల ధాన్యం, అదే విధంగా ఇషాన్ అగ్రో మాందాపూర్ మిల్లులో 39,454 బస్తాల వరిధాన్యం పక్కదారి పట్టినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గుర్తించి ఫిర్యాదు చేశారని తెలిపారు. మొత్తం మీద 2,75,102 బస్తాలు పక్కదారి పట్టేవిధంగా వ్యవహరించారని తెలిపారు. దీంతో మిల్లులు యజమానులు పరమేశ్వర్‌రెడ్డి, మధుకుమార్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నయా సాల్.. ఫుల్ జోష్

- పోటెత్తిన భక్తులు
- ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు

జోగుళాంబఆ లయంలో ఎమ్మెల్యే విజయుడు, నాయకులు

అలంపూర్, జనవరి 1: న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుం చి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో అలంపూర్ క్షేత్రం నూతన శోభను సంతరించుకున్నది. జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బాలబ్రహ్మేశ్వర స్వామికి సో మవారం ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో అభిషేకాలు చేయించారు. నూతన సంవత్సరం ప్రత్యేక రోజును పురస్కరించుకొని భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయాల్లో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ఆలయాల దర్శనాంతరం తుంగభద్రానది తీరంలో ఆలయ పరిసరాల్లో ఆహ్లాదంగా గడిపారు. దేవస్థానం వారు ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన సత్రంలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. దైవదర్శనం కోసం భక్తులు ఇబ్బందులు పడకుండా పాలకమండలి సభ్యులు, ఈవో ఏర్పాట్లను పర్యవేక్షించారు. వందలాది వాహనాలు రావడంతో పార్కింగ్‌లో ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడింది. న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని ఎమ్మెల్యే విజేయుడు అలంపూర్ క్షేత్రంలోని ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం షాఅలీఫహీల్‌మాన్ దర్గాను దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని ఆయా చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

మల్దకల్, జనవరి 1 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీనియర్ సివిల్ జిల్లా జడ్జి ప్రభాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,బాబురావు, విక్రమ సింహారెడ్డి, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే సద్దలోని పల్లిలో వెలిసిన స్వయంభూ కృష్ణస్వామి ఆలయం, పాల్వాయిలోని అడవి ఆంజనేయ స్వామి ఆలయంలో భ క్తులు స్వామివార్లను దర్శించుకున్నారు. లక్ష్మీ వేంకటేశ్వర స్వామిని ఎంపీపీ రాజారెడ్డి దంపతులు, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి దంపతులు, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సీతారామిరెడ్డి దర్శించుకున్నారు. వీరికి చైర్మన్ స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించారు.

సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

ఆత్మకూరు, జనవరి 1: న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం భక్తులు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణకిరీటంతో బాబా భక్తులకు దర్శనమిచ్చారు. పోటెత్తిన భక్తులకు అనుగుణంగా మందిరంలో నిర్వాహకులు తగిన ఏర్పాట్లుచేశారు. జూరాల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మందిరంలో వలంటీర్లుగా వ్యవహరించి భక్తుల కు సేవ చేశారు. అదేవిధంగా పట్టణంలోని బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, మల్లాపురం ఆంజనేయస్వామి ఆలయం, హనుమాన్‌నగర్‌లోని స్పటికలింగేశ్వర స్వామి ఆలయాలు కూడా భక్తులతో కిక్కిరిశాయి. కార్యక్రమాల్లో మందిరం కార్యదర్శి దివాన్జీ ప్రభాకర్‌రావు, ప్రతినిధులు సంతోష్‌కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

వైభవంగా పడి పూజ

గద్వాలటౌన్, జనవరి 1 :జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఏకశిలపుదునెట్టాంబడి పూజ కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి వారికి తెలవారు జామున 4గంటల నుంచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్వామి వారికి అష్టాభిషేకం, పుష్పాభిషేకం, గణపతి హోమం, నిత్యాభిషేకాలు, సహస్రనామర్చనలు నిర్వహించారు. 108 కళాశాలతో స్వామి వారికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. అంతకు ముందు స్వామి వారికి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు.

బాబానుద ర్శించుకునేందుకుబా రులుదీరినమ హిళా భక్తులు

మల్దకల్ఆ లయంలో జడ్జిని స్వామి వారిశేష వస్త్రంతో సన్మానిస్తున్న చైర్మన్

స్వామివారికి లక్షపుష్పార్చనచేస్తున్న భక్తులు

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

శాంతినగర్‌లో వడ్డేపల్లి శ్రీనివాసులును సన్మానిస్తున్న అభిమానులు

డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

అయిజ, జనవరి 1 : మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్త ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12గంటల నుంచి పిల్లలు, పెద్దలు కేక్‌లు కోసి ఒకరికొకరు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అయిజ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్‌లను కోసి సంబురాలు చేసుకున్నారు.

ఎర్రవల్లి చౌరస్తా మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 1 : ఎర్రవల్లి చౌరస్తా మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో భాగంగా పెద్దలు, చిన్నారులు, అందరూ కలిసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనసంవత్సర వేడుకల సందర్భంగా కేక్‌లు కట్‌చేసి, సీట్లు పంచుకున్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జనవరి 1 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం కొత్త ఏడాది 2024కి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి 12గంటల తర్వాత యువకులు, పెద్దలు, విద్యార్థులు, చిన్నారులు కేరింతలు మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు.

ధరూర్ మండలంలో..

ధరూర్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను యువత, పెద్దలు, చిన్నారులు ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే క్రైస్తవులు చర్చీల్లో ప్రత్యేక పార్థనలు నిర్వహించగా చిన్నారులు నృత్యాలతో అలరించారు. మండలంలోని పెద్దపాడు గ్రామంలో ఎంబీ బేతని చర్చిలో నిర్వహించిన న్యూఇయర్ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవి, ఎంపీపీ నజీమున్నీసాబేగం, చిన్నపాడు సర్పంచ్ ఆంజనేయులు, తోట రాముడు, శివ, నర్సింహులు, హన్మంతు, రాము పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో న్యూ ఇయర్ వేడుకలు

అలంపూర్, జనవరి 1 : పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నాలుగు రోజులుగా వింటర్ ఫెస్ట్ వేడుకల్లో భాగంగా ఇంగ్లిష్ నైట్, ఫన్నీ గేమ్స్, మ్యాజిక్ షో, కార్టెన్ రైజర్ తదితర కార్యక్రమాలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సోమవారంతో వేడుకలు ముగిశాయి. ఆదివారం అర్ధరాత్రి 12గంటలు దాటగానే పటాకులు కాలుస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కేక్ కట్ మిఠాయిలు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ రవిప్రకాశ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి 1: మండలంలోని వివిధ గ్రామాల్లో యువతీ, యువకులు, ప్రజలు న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 స్వాగతం పలుకుతూ సంబురాలు నిర్వహించుకున్నారు. స్నేహితులకు, ఆత్మీయులకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను పట్టణ ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని సీఐ కార్యాలయంలో ఇన్‌చార్జి సీఐ రవిపాల్ కేక్ కట్ చేశారు. అలాగే ఎంపీపీ గుంతమోనిక ఫుడ్ పురమిడ్ దాబాలో కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమలో ఎస్సైలు మంజునాథ్‌రెడ్డి, హరిప్రసాద్, జ్ఞానేశ్వర్, ఏఎస్సై సాగర్, సిబ్బంది వెంకటస్వామి పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జనవరి 1: మండలకేంద్రంలోని కోదండరామస్వామి ఆలయ ఆవరణలో సోమవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కరాటే విద్యార్థులు కరాటే మాస్టర్ రాగిణి సురేందర్, నిఖిల్ యాదవ్, మైత్రీ ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి న్యూఇయర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్స్ చేతుల మీదుగా కార్తీక్ బ్రౌన్ బెల్టు అందుకున్నాడు.

పోటాపోటీగా..

- ఆత్మకూరులో నాలుగు కల్లు దుకాణాలు ఏర్పాటు
- ఆధిపత్య పోరుతో వెలిసిన షాపులు
- పట్టించుకోని ఆబ్కారీ శాఖ

ఇతరచోట కొత్తగా షెడ్డును ఏర్పాటుచేసివిక్రయాలు సాగిస్తున్న వ్యాపారులు

ఆత్మకూరు, జనవరి 1: కొత్త సంవత్సరం కానుకగా ఆత్మకూరులో నాలుగు కల్లు దుకాణాలు వెలిశాయి. పట్టణంలో ఒక్కటే లైసెన్స్ కల్లు దుకాణం ఉండగా అనధికారంగా మూడు కల్లు దుకాణాలు అక్రమంగా ఏర్పడ్డాయి. సాధారణంగా ఏపార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉంటే ఆ పార్టీలకు చెందిన వారే కల్లు దుకాణాలను నిర్వహిస్తారు. గతంలో బీఆర్ఎస్ సానుభూతిపరుడు అనిల్‌కుమార్ గౌడ్ కల్లు దుకాణం నిర్వహిస్తుండగా ప్రస్తుతం అధికారం మారడంతో కాంగ్రెస్ శ్రేణులు కల్లు దుకాణం నిర్వహించాల్సి ఉంది. ఆ పార్టీ శ్రేణుల్లో సఖ్యత లేక పోటాపోటీగా ముగ్గురు వ్యక్తులు దుకాణాలను ఏర్పాటు చేశారు. అధికారికంగా లైసెన్స్‌డ్ దుకాణం ఉండగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మొగిలి గంగాధర్‌గౌడ్, రఘుగౌడ్, బాలాగౌడ్ దుకాణాలు ఏర్పాటుచేశారు. పార్టీలోని వర్గపోరు కారణంగానే మూడు దుకాణాలు ఏర్పడ్డాయని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. తమకంటే తమకు ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్నాయంటూ ఎవరికి వారు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. దుకాణాల ఆధిపత్య పోరులో ఆదివారం నలుగురి మధ్య పెద్ద వివాదమే జరిగింది. ఎమ్మెల్యే ఎవరికీ ఆమోదం తెలపకపోవడంతో ఎవరికీ వారు దుకాణాలు ఏర్పాటుచేసుకొని కల్లు విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సిన ఆబ్కారీశాఖ పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కృతిమంగా తయారుచేసి విక్రయించే కల్లుకే ఇంత పోటీ నెలకొనడంపై ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్‌గౌడ్‌ను వివరణ కోరగా కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తమ దృష్టికి రాలేదన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుకాణంలో ఒక్కటే ప్రాంగణంలో ఎన్ని కౌంటరైనా పెట్టుకోవచ్చని, ప్రాంగణం వీడి ఇతర చోట్లలో విక్రయాలు జరిపితే అది తప్పని చెప్పారు. ఏదిఏమైనా అధికారులు పట్టించుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బీచుపల్లిలో ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామి పూజలో బీఆర్ఎస్‌జి ల్లా నాయకుడుగడ్డ ం కృష్ణారెడ్డి

ఇటిక్యాల, జనవరి 1 : న్యూఇయర్‌ను పురస్కరించుకొని సోమవారం బీచుపల్లి క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రంలోని శివాలయం, కోదండరామాలయం, లక్ష్మీహయగ్రీవ సమేత జ్ఞానసరస్వతీ అమ్మవారి ఆలయం, ఆంజనేయస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీవారు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

అయిజలో..

అయిజ, జనవరి 1 : కొత్త ఏడాది సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మండలంలోని ఉత్తనూర్ ధన్వంతరి వేంకటేశ్వరస్వామి, స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి, భ్రమరాంబిక, గుంతరామలింగేశ్వరాలయం ఆలయాల్లో భక్తుల సందడి కనిపించింది. అయిజ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చీల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నిర్వాసితులకు ఉద్యోగాలివ్వాలి

పెబ్బేరు, జనవరి 1: దశాబ్దాల కిందట నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు కింద సర్వం కోల్పోయిన నిర్వాసితకుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. సోమవారం పెబ్బేరులోని జూరాల క్యాంపులో వారు సమావేశమై ప్రాజెక్టు నిర్మాణం మూలంగా వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూలు జిల్లాలకు చెందిన 67గ్రామాల్లో ఎంతో నిరాశ్రయులయ్యారన్నారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలనికోరారు.

పాఠశాలలో ఫర్నీచర్ చోరీ

అయిజ, జనవరి 1 : మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్ఎస్‌లో గదుల తాళాలను పగులగొట్టి ఫర్నీచర్ చోరీ చేసినట్లు హెచ్ఎం కర్రెప్ప తెలిపారు. శనివారం సాయంత్రం కొందరు గుర్తు తెలియని దుండగులు గదుల తలుపులు విరగగొట్టి విద్యార్థులు వినియోగించే ఆట వస్తువులను చోరీ చేశారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలోని బాత్‌రూంల తలుపులు విరగగొట్టి నీటి తొట్టీలను ధ్వంసం చేశారని వాపోయారు. మన ఊరు – మన బడి కింద పాఠశాల ఎంపికైనందునా డిజిటల్ బోర్డులు, గ్రీన్ బోర్డులు వంట సామగ్రి రూ.10 లక్షల విలువ ఉంటుందని, భవిష్యత్తులో వాటిని కూడా చోరీ చేసే అవకాశం ఉందని, చోరీ చేసిన దుండగులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్సై నరేశ్‌కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు.

చెరుకు పంట దగ్ధం

అమరచింత, జనవరి 1: ప్రమాదవశాత్తు చెరుకు పంటకు నిప్పుంటుకొని పంటతోపాటు డ్రిప్ పైపులు పూర్తిగా దగ్ధమైన ఘటన మండలకేంద్రంలో శివారులో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. బాధిత రైతులు నారాయణరెడ్డి, చంద్రన్న, బాబు కథనం ప్రకారం తమ ఏడు ఎకరాల పొలంలో పండించిన చెరుకుపంట దగ్ధమైందని సోమవారం ఉదయం గమనించిన పక్క పొలాల రైతులు సమాచారం ఇవ్వగా అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న చెరుకు రైతుల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రాజన్న, తిరుపతయ్య ఘటనా స్థలాన్ని చేరుకొని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు

అమరచింత, జనవరి 1 : హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తి కావడంతో ప్రారంభ కార్యక్రమానికి దీవేనలుగా ఇంటింటికి చేరుతున్న అయోధ్య అక్షింతలు సోమవారం మండలకేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరగా ఆలయ నిర్వాహకులు, అయ్యప్పస్వాములు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఊరిగించారు. రాజు, భాస్కర్, నర్సింహ, కృష్ణ మాట్లాడుతూ అయోధ్య రామమందిర ఆలయం ప్రారంభం ఈనెల 22న జరుగుతుందని, అందుకు అందరూ హాజరుకావాలన్నారు.

ఖిల్లాఘణపురంలో...

ఖిల్లాఘణపురం, జనవరి 1 : ఈనెల 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా అయోధ్య నుంచి తీసుకొచ్చిన రామపూజిత అక్షింతలను సోమవారం మండల కేంద్రంలోని దళితవాడలో ప్రారంభించారు.

అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి